## గొప్పవారితో గుసగుసలు

# శ్రీనాథుడు

కీ॥ శే॥ ।జీ। వారణాసి శ్రీనివాసరావు

[కొండవీడుదుర్గం—నెమళ్ళబురుజు దగ్గర చప్టా—సుఖాసీనుడై శ్రీనాథుడు —పరిసరాల కొందరు—శిష్యులు శ్రీలు]

కొందరు బ్రాహ్మణులు: (ప్రవేశిస్తూ) ధీమణీ, కవిసార్వభౌమా!

నేను: (ప్రవేశం)

కొందరు: "బ్రాహ్మీదత్తవరప్రసాదు డవురు ప్రజ్ఞావిశేషోదయా
జిహ్మస్వాంతుడ వీశ్వరార్చనకళా
శీలుండ వభ్యర్హిత
బ్రహ్మాండాదిమహాపురాణచయ తా.
త్పర్యార్థ నిర్ధారిత
బ్రహ్మజ్ఞాన సుధీనిధానమవు నీ
భాగ్యంబు సామాన్యమే!"

శ్రీ: (నన్ను కనుసైగచేసి) రావోయి రా, కూర్చో. వస్తానన్న వేళ కొచ్చావ్. రాత్రి వంట పూటింట్లో సౌకర్యంగా వుందా?

నే: చిత్తం. వీరంతా యెవరండీ?

శ్రీ: ఇప్పు డాపద్యం చదివినవాళ్లనేమన్ను? కొందరో నొకడు.: వందిమాగధు లనండి. (నాతో) ఏమండోయ్! మీ రెవరో యెరుగం గాని మా సార్వభౌముడి గారి పొడ కనుపిస్తే మే మెప్పుడైనా వచ్చి యిట్లా గౌరవిస్తుంటాం.

నే: మా సార్వభౌముడి అంటారేం మన సార్వభౌము డనక (శ్రీతో) అంటే తమ రెన్నటికీ సార్వభౌములే నన్నమాట వీరు వంది మాగధులు. (స్త్రీలను జూపుతూ) వారో?

శ్రీ: (చిరునవ్వు నవ్వుతూ) వాండ్ల నేమన్ను? నా పాడకన బడ్తే వాండ్లు తయారౌతూంటారు.

నే: వాండ్లులేందే, తమకు కాలక్షేపం కాదుగా!

శ్రీ: ఇంకేం యెరుగున్నావుకదా.

నే: ఎరక్కేం, జగద్విదితం! అయితే ఆస్తోత్రంలో' ఉరుప్రజ్ఞావిశేషోదయాజిహ్మస్వాంతుడ వంటే యేమి టండీ?

శ్రీ: ఎట్లా చెప్పను! దానికేం ఎన్నిమాట్లో ఎందరితోనో చెప్పింది. నీ యెదుట చెప్పక పోవడమేం, పాపం ఏదో రహస్యంగా కనుక్కోవాలనివచ్చిన వాడికి. ముందు నాకేం రహస్యా ల్లేవని తెలుసుకో. అందుకనే వీండ్ల నవతలికి పొమ్మన్నా, నీవడిగిందానికి. బాగా మాట్లాడుతా నన్నమాట పెంచా గానీ చేతనైనం తనొక్క అర్థంచేసుకో.

నే: తెలిసింది. మహాపురాణచయతాత్పర్యార్థనిర్ధారితబ్రహ్మజ్ఞానసుధీనిధానమవు' అన్నారే, బ్రహ్మజ్ఞానానికి, పురాణాలకు సంబంధమేమిటి?

శ్రీ: మహాపురాణతాత్పర్యార్థ మేమిటో గట్టిగా విచారిస్తే పురాణాలకు బ్రహ్మజ్ఞానానికి ఉన్న సంబంధం తెలుస్తుంది.

నే: అంటే?

శ్రీ: అంటే యేమిటంటే, ఏపురాణ తాత్పర్యం అర్థంచేసుకున్నా, 'ఇదంతా వట్టిదని, బ్రహ్మనిత్య'మనేరా తేలేది. అది సత్యమా పురాణ మీ పులలణమనక అష్టాదశ పురాణాలూ గాలించి నిర్ధారణచేసుకుంటే మంచిది.

నే: (ఆశ్చర్యంతో) మిమ్మల్ని చూస్తే నాకాశ్చర్యమౌతూంది. ఆంధ్రకవుల్లో మీయంత దేశాటనం చేసినవారు, కష్టాలు పడ్డవారు, సుఖపడ్డవారు, పాండిత్యం సంపాదించినవారు నలుపురు మెచ్చుకుంటూ హడలిపోయే కవిత్వం చెప్పినవారూ ఎవరూ లేరే! ఒక్కొక్కసారి నాకు మీ రూరికే యింటిపట్టున పట్టు మని నెల్లాళ్లైనా వున్నారా అనుపిస్తుందే, అన్ని పురాణాలు కూడా యెట్లా యెప్పుడు చదివారు, వాటి తాత్పర్యార్థ నిర్ధారితబ్రహ్మజ్ఞానా న్నెపుడు సేకరించుకున్నారా అని విస్తుపోతూ వుంటా.

శ్రీ: అదేమిటోయ్, వెర్రి శంక! బ్రాహ్మీదత్తవరప్రసాద మేమైందనుకున్నావ్?

నే: చిత్తం తెలివితక్కువశాణ్ణి, దాన్లోనే వుందిగా. అయితేనయ్యా సర్వజ్ఞ సింగమనీడు సభలో 'నెటుల మెప్పించెదో నన్ను నింకమీద, సరససద్గుణనికురుంబ శారదాంబ' చెప్పినపద్యం, ఏదో చప్పాలని చెప్పిన పద్యమా—

శ్రీ: అర్థమైంది. లేకుంటే మీకు దేవీ ప్రత్యక్షముందా అని కామా నీసందేహం. దానికేం జెప్పను? ఆ విషయ మేం జెప్పినా మీకాలం వాండ్లు నమ్మరుగా?

నే: కొంచె మట్లాయిట్లా, అడుగుతా గాని నేను నమ్మకమున్న వాణ్ణే; సెలవియ్యండి.

శ్రీ: ఐతే చెప్తావిను - నాకే కాదు పదేళాలు పొంది సిద్ధిచెందినవాం డ్లందరకు దేవతా ప్రత్యక్ష మనుగుంది. వాండ్ల కెట్టి యవస్థలోనైనా తల్చుకుంటే దేవి కంఠ్ఠయెదుట నిల్చున్నట్లుంటుంది. నా కా రాజుగారి సభకేగేటప్పటి కందలి పండితుల్ను, పండితప్రభువును జూచేటప్పటి కాయమ్మ ప్రత్యక్షంగా నట్లా గన్నా. ఎప్పుడూ నా కట్లాగే ఉంటుంది. ఇప్పుడూ అట్లాగే వుంది.

నే: చిత్తం, నేనూ కొంతయెరుగున్నా.

[ఉన్నవాండ్లంతా అంతర్ధాన మౌతారు] (దాని కాశ్చర్యపడి) యి దేమిటండీ, వీండ్లంతా యేరీ!

శ్రీ: ఎవరు?

నే: ఇందాకట్నుంచీ యిక్కడున్నవాండ్లు.

శ్రీ: ఎవరున్నారు?

నే: ఏమిటండీ, కొందరొచ్చి పద్యం చదివిరి; నేను వాండ్లను వందిమాగధు లంటిని. స్త్రీ లుండిరి. వాండ్లు లేందే జరగ దను కొంటిమి! వాళ్లేంరే?

శ్రీ: నాయనా, నీకు నామీద భక్తికిది నిదర్శనం. నాపేరు విన్నప్పుడల్లా నీ కట్లా గనుపిస్తూంటుంది, నేనేం దలుచుకున్నా నాకు దేవి కనబడ్డట్లు.

నే: (కొంచెమాగి) కావచ్చునండీ! లేకపోతే ఆస్త్రీలు తిరుగుతూన్న పూలతోటేదీ, వచ్చిన వాండ్ల చంకల్లో గ్రంథా, లేవీ, కొండవీడు దుర్గమేదీ, నెమళ్లబురుజుచప్టా యేది?

శ్రీ: ఓహోహో! నీవు కవివే?యిది కాశీపట్నం.

నే: ఔనాను. మీతాతగా రిక్కడ్నే కాదండీ వుంది.

శ్రీ: ఔను వారూ,మానాన్న గారూ ఇక్కడ్నే. నా చిన్నతన మీ వూళ్లోనే జరిగింది. అజ్జరుసుతూండగానే చంద్రశేఖరస్వామి యిక్కడికి రావడం, నాకు సరస్వతీ ఉపాసన కటాక్షించడం అంతా జరిగింది. నా పద్దెనిమిదో యేట కొండవీడు చేరి, రెడ్డిరాజుల ఆస్థానాల్లో ప్రవేశించా.

నేను: చిత్తం. తమపేరు—

శ్రీ: శ్రీనాథు డంటారు కాని నిజాని కది కాదు. మా వాండ్లు చిన్నప్పుడు నన్ను వల్లభా వల్లభా అనేవారు, ఆంధ్ర వల్లభుడి పేర. నా యిరవయ్యో యేడ్నుంచి యిప్పటి పేరు వెంటబడ్డది.

నేను: బిరుదు నామమా?

శ్రీ: ఏమో యెట్లా వచ్చిందో గుర్తులేదు. ఏమిటి దానికి? చేతులో నెప్పుడూ ఏమీ వుండదు కాని జరుగుబాటుకు లోపం లేదన్నదూ. దాన్ని చూచి యెవడో యీయన శ్రీనాథుడ్రా అంటే, అంతా ఆరంభిస్తారట్లా.

నేను: అట్లా చెప్పండి! నే నెప్పుడూ అనుకుంటుంటా ఏమిట్రా అబ్బా, శ్రీనాథుడు అనే పేరెవ్వరు ఎక్కడా యెవరికీ పెట్టడం చూడం, వినమేనని అయితే తమకు చంద్రశేఖర స్వామి విద్య నేర్పారా.

శ్రీ: లేదు లేదు. మా తాతగారు మంచి కవి పండితులు. మా నాన్నగారి కవిత్వంకంటే పాండిత్యం పెద్దది. వాండ్లిద్దరి అనుగ్రహంవల్ల నాకు చదువు వొచ్చింది. నాకొక్క వెళిలుండేదోయ్—ఏదైనా ఒక్కసారి విన్నా చదివినా కంఠతా వచ్చేది.

నేను: లేకపోతే అంత పండిత కవు లెట్లాగై వుంటారు. అంత పేరెట్లా సంపాదించి వుంటారు. మరి, తమ చరిత్ర చూస్తే తమరు మహా స్వతంత్రులుగా కనుపిస్తారే. స్వతంత్రించి యేదైనా కావ్యం చెప్పకుండా పురాణాలు నైషధాంధ్రీకరణంతోనే కాలం గడిపారేం?

శ్రీ: చెప్పకేం? చెప్పా, ఎన్నో చెప్పా. వాట్ని గురించి ఒక సీసంకూడా చెప్పాగా యెక్కడో? అవేమీనిలవక నీ వన్న వే నిల్చాయి. వాట్లో ఒక్కటి నిలవాలసిందే గాని నాపేరుతో గాకుండా వల్లభామాత్యుడి పేరుతో నుంది క్రీడాభిరామం. దాన్ని తెల్లాళ్ల చదువులు సభ్యతలు గౌరవించిన మన మహానుభావులు అసభ్యకావ్య మని అంతు చేశారు. ఏమిటో? మొత్తానికి నా స్వతంత్ర కావ్యాలకంటే నీవు చెప్పినవే బాగున్నాయనుకుంటా.

నే: ఎందుకనో?

శ్రీ: నిజాని కంతే. మన మెంత పాటుపడ్డా సంస్కృత కవు ప్రతిభను తీర్పును మించలే మనుకుంటా. ఏదో కొంచెతనాల్తో చమత్కారాలతో రస మొప్పించాలసిందేగాని, నిగ్గుదేరిన భావాలు అవ్వి వాట్లోనే వున్నా యనుకుంటా. కాబట్టే నా ఆంధ్రీకరణాల కొచ్చిన పేరు స్వతంత్ర రచనలకు రాలా. నా నైషధం చూడు. మీ కంతా నేను తేల్గ్గా వ్రాసినట్లు కనిపిస్తుంది కాని కొంత కృషి చేస్తేనే గాని సాగిందికాదు.

నే: ఎప్పుడు చేశారండీ ఆ కృషి!

శ్రీ: అట్లాగే దార్ని పోతూ మకాం చేసినపుడల్లా చెప్పేవాణ్ణి. శిష్యు లుండేవాళ్లు కాబట్టి వ్రాసుకుంటుండే వాండ్లు. ఒక్కొక్క పట్టణంలో కొన్ని నెలల తర బడుండే వాణ్ణి. అప్పుడు కొంచెం దీర్ఘరచన కవకాశం దొరికేది.

నే: ఒక్క మాటడుగుతా. క్రీడాభిరామ మంటి గ్రంథం నిలవకపోవడాని కందున్న కొన్ని పచ్చిపచ్చి పద్యాలే కారణంగదా, పోనీ వాటిని తేల్చి చెప్పకపోయినారా?

శ్రీ: ఇదంతా భ్రాంతోయ్. ఆ విషయం పూర్తిగా చెప్తా విను. అవి రానేట పుడీ తెల్లాళ్లు వస్తారని, వారి మన సాంప్రదాయాల తారతమ్యాలు పాటించకుండా మన యనుదినచర్యను, ఊహాపోహల్ను కూడా వారి వరవడి ననుసరించి దిద్దుకుంటా మని నాకు తోచలా. ఇందుకని దాని అంతును నే నంగీకరించా ననుకోవద్దు. కుచకచాది వర్ణనలు ఏహ్య మనుపిస్తే, అవి లేకుండాచేయరాదూ? నపుంసకులను తురకాళ్ళు తయారుచేసినట్లు వాండ్ల కవి అపరిపూర్ణాలయ్యేటట్లు చేయరాదూ? ఇట్లా ఆక్షేపించే అయ్యలంతా నీచశృంగార మని వా రనుకునేది లేకుండానే సంసారాలు గడుపుతున్నారా. మరొకటి: ముఖాద్యంగ వర్ణనలు ఆనందదాయ! ముక్కె, మర్మాంగవర్ణనలు, తత్సంబంధవర్ణనలు కటువు లెట్లాగైనాయ్. అవిమటుకు చేసే తీర్నచేస్తే యెందు కంద మనుపింపవు? నే చెప్పినవాట్లో నట్లాటి వందంగా లేవని యెవ రనగలరు? ఏదో వంక పరకచాట్ల నంగీకరించే మాయసంఘం అట్లాటివా ట్నన్నిటిని అసభ్యా లనగలిగింది కాని, నిజానికి వాట్లో నేముంది? సృష్టిలో మన కిష్టంలేని వెన్నున్నాయి. అన్నిటిని నాశనం చేసామా, అవి రుచించేవాండ్లే వాటి నాదరిస్తారు. మిగతా వారంతా వాటి జోలికి పోకుండా వుండగూడదూ? ఇంతకు అదే కావా లని బూతులపంచాంగాన్ని గుణిస్తే వద్దన్నా బాగుంటుంది. అట్లా గాకుండా యేదో వ్రాస్తే, దాన్తో నేమైంది యింత గంద్రగోళానికి?

నే: సత్యం. అయితే తమకు రోజూ శివ పూజ జరగాలిసిందన్న మాటే?

శ్రీ: ఏదైనా శారీరకబాధ యేర్పడితే దప్ప జరిగి తీరాల్సిందే!

నే: ప్రయాణా లేస్తూంటే యెట్లాగండీ?

శ్రీ: మా ప్రయాణాలు. దినచర్యా వేరు: మీ ప్రయాణాలు, దినచర్యవంటివికావు. భోజనానంతరం బయలుదేరి ప్రొద్దుగూకేటప్పటి కొక వూరు చేరుకుంటాం. తెల్లారుఝామున బయలుదేరి ఝాంపొద్దు కింకొక వూరు చేర్తాం. మాకు మీ కాఫీబానిసత్వం లేదు. ఊరు చేరగానే స్నానంచేసి యీశ్వరార్చ నారంభిస్తాం. పూర్తి చేసుకుని భోంచేస్తాం. ఇబ్బందేముంది దాన్లో?

నే: చిత్తం. కోపం రాదుకదా; ఒక మాటడుగుతా.

శ్రీ: అడగవోయ్. ఒక డడికేమాట కొచ్చే కోపం అదేం కోపమోయ్, కోపమంటే యేదో ధర్మం విఘాతమయ్యేటప్పుడొచ్చేది కోపంగాని. మీ కాలంలో పెద్దపెద్ద మాటల్ను తూలికల్లా గగరేసి వాడుతున్నారు. నీ వడగొచ్చేది నాకు తెలుసు; అడుగు చెప్తా.

నే: అనుదినం ఆ యీశ్వరార్చనేమిటి, ప్రతి రోజూ...

శ్రీ: ఊం, అనూ, ఆ సహవాస మేమిటి! అదే గదూ అడిగేది? దానికీ సమాధానం కావాలి?. చెప్తా విను. నీ విట్లాగడగడం మంచిదైంది. నన్నంతా యిట్లా అనుకుంటున్నారే, సమాధానమిస్తే బాగుంటుం దనుకుంటూంటా. నీ పుణ్యమా అని అవకాశం దొరికింది—సంతోషం. నేనన్ని గ్రంథాల్రాశా, నంతదేశం తిరిగా నెక్కడా నేను మతకర్త ననిగాని, మహాత్ముణ్ణనిగాని, చివరకు ఘనుణ్ణనిగాని చెప్పుకోలా! ఎంతవరకూ గొప్పవారి దార్ని నడవడానికి యత్నించాతప్ప. అట్లాటివాడికి లేనిపోని గొప్పతనం మీరంతా తగిలించి దానికి తగ్గ నడవడిక లేదని నిష్ఠూరాడ మెందుకూ, పాపం వట్టిభ్రమ! కాబట్టి నేను సామాన్యుణ్ణి. నీ వెత్తినవిషయం సంఘ నియమ రీత్యా చూస్తే గొప్పవిషయంగా కనబడ్డా కేవల మానవలక్షణదృష్ట్యా విమర్శిస్తే సాధారణ విషయం. కేవల శరీరతత్త్వాధిక్యంచేతగాని, వాంఛానుగతమైన వినూత్న అభిలాష చేతిగాని, ఒక్కొకసారి గాని, సర్వదాగాని ఒకడి మనస్సు చలిస్తుంది. తిండివిషయం విచారించు, ఉన్నది చాలక యింకా తిందా మనుపిస్తుంది; కొత్త పదార్థా న్ననుభవిద్దా మనుపిస్తుంది దానికి గావలసిన జీర్ణశక్తి కలిగినంతమేర. అట్లాగే నీ వన్న భావం ప్రకోపిస్తుంది. తద్వారా ఉపశమిస్తుంది.

నే: చిత్తం బోధపడింది. తమ రెక్కడికెళ్ళినా కామమ్మకూడా యెందుకు?

శ్రీ: సంఘం రహస్యప్రవర్తనను విమర్శించినట్లు బహిరంగ ప్రవర్తనను విమర్శించదు. వ్యసనలోలు లందరికీ యిదే బ్రహ్మసూత్రమంతే ఉపకరిస్తుంది. దీన్ని వెంటబెట్టుకుని పోవడ మారంభించినప్పట్నుండి నాకా బాధలు రెండు—పై వ్యసనబాధ, అట్టి విమర్శ బాధ వెనకబడ్డాయ్.

నే: ఎన్నేళ్ల నాట్నుండీ యీ బహిరంగ ప్రవర్తన?

శ్రీ: కొంత పేరు వచ్చినప్పట్నుంచీ.

నే: తమరు కన్నడ దేశంలో...

శ్రీ: ఆ బహు కష్టపడ్డా. ఏమిచెయ్యనోయ్! ఈ రాజు ల్దగ్గర ఆస్థాన కవులు, పండితులు చాలవరకు గట్టివాండ్లుకాక, తాత తండ్రుల తరాల్నుంచి ఉన్నవాండ్లుంటారు. వంశానుక్రమంగా అట్లాటి త్వాష్టుల్లు క్రొత్తవాండ్లను చేరనివ్వరు. అందుకని కొత్తవాండ్లంతా ముందు వాండ్ల నాశ్రయిస్తారు. మనసంగతా దేశంలో తెలీనసుకో. అందుకని మనమూ అట్లాగే చెయ్యాలిసొచ్చింది. అనుదినం దైవ దర్శనాని కెళ్లినట్లా అపాత్రుణ్ణి త్రికాలములయందూ దర్శించేవాణ్ణి అదుగో నిదుగో నని అర్నెల్లు గడిపాడు. నేను సుకుమార్ని! పరవాసాని కలవాటు పడ్డవాణ్ణిగాను; పైగా వాండ్ల భోజన సాంప్రదాయం, మంది కాదు; అచటి బ్రాహ్మలు బ్రాహ్మలా నిజంగా ననుపించేది; ఇప్పటికీ అట్లాగే వుందనుకుంటా. ప్రాణం విసిగి శ్రీ విరూపాక్షు దర్శనం చేసుకుని పంపా ఘంటాపథంలో వస్తూన్న చక్రవర్తి వాహన్నా నొకరో జడ్డు తగిలి ఆ పద్యం చెప్పా. విని స్వామీ సభకు రమ్మన్నారు. వెళ్లా; గొప్పగౌరవం పొందా. గౌరవమేమిటి, కనకాభిషేకం, సార్వభౌమ బిరుదు, తదీయ చిహ్నాలు అన్నీ లభించాయ్.

నే: దక్షిణాధీశుముత్యాల శాల న్నారేమిటి? ముత్యాల్తో నెట్లా కట్టా రా శాల్ను?

శ్రీ: ముత్యాల్తో కట్టలా. అదొక శిలా సభామందిరం. దాని స్తంభాలకు కప్పులోపల భాగానికి మొకమల్ గుడ్డ నమర్చారు. దానిమీద ముత్యాల సరులను, స్తంభాలకు కప్పుకు, ముకమలెక్కణ్ణోతప్ప కనబడకుండా కూర్చారు.

(18 వ పేజీ చూడుడు)

# మహానందిలో ఒకపూట

దోవపొడుగూనా కి పరుగెత్తి మాయమైపోయింది.

విపినాంతఃపురంలో ఒక సౌందర్య లోకం నిర్మించుకుంది మహానంది. మహానంది మార్గంతో బాగుడువూత లాడలేకపోవటం అంధత్వం. ముందుకుపోయిన కొద్దీ మార్గం మాయమవుతూనే ఉంది. మహానందికోసం పోతున్నానో, మార్గం వెంట పరుగెత్తుతున్నానో! గోధూళిలో స్నానం చేస్తున్న గొల్లకాపరులను చూస్తే, మహానంది నీటిబుగ్గలో మునగాలనే వాంఛ తీవ్రం కాసాగింది. మా కారు విమానగర్జన చేస్తోంది. అది గూడ్సు బండిని తల్చుకుంటోందని ఊహించాం. "వచ్చేశాం" అన్నాడు డ్రైవర్. నిత్యశ్యామలాంబరధారిణిలైన కొండఒడిలో మారాంపట్టి కూర్చున్న 'మహానంది' నాకు కనిపించింది.

మహానందీశ్వరాలయం ముందుకు వచ్చేటప్పటికి కనపడేవి—తీరిగ్గా పేలు చూచుకుంటున్న కోతులు, ఆ ప్రక్కనే ఉన్న చెంచు స్త్రీలు—వాళ్ళూ పేలు చూచుకుంటూ వుంటారు. జాతిభేదం చేత కోతుల్ని చూచి వెక్కిరిస్తాం. పాపకు పాలిస్తూ, పేలు చూపించుకుంటున్న చెంచు స్త్రీని చూస్తే, నాకు చూస్తూనే ఉండబుద్ధి పుట్టింది. వాళ్ళు బీదలు. అట్టే చూడగా వాళ్లు నిజంగా ఏదో ఆనందం అనుభవిస్తున్నట్లు నాకు తట్టింది. అసూయపడ్డాను. వాళ్ల కోర్కెలకు పరిమితి ఉంది; కాబట్టి వాళ్లకి ఆనందం సులభసాధ్యం. స్నానం చెయ్యటంకూడా ఒక కోర్కె. వాళ్ళకు ఆ కోర్కెకూడా లేనట్లు కనపడింది. వెడుతూనే మహానంది నీటిబుగ్గలో స్నానం చెయ్యాలని మహాసరదా పడ్డాను. కాని అప్పులవాడితో, చెప్పులవాడితో, ఫొటోగ్రాఫర్ తో వెళ్లినంత బుద్ధిహీనత ఇంకొకటి లేదు. కెమేరాని మెళ్లో వేలాడేసుకొని, పళ్లతో నాలికను బిగించిపట్టి—అనగా నాలికను కట్టివేసి!—ఏదో ఘోరకార్యం చెయ్యబోతున్నవాడిలాగా మా మిత్రుడు పేలు తీసుకుంటున్న చెంచువాళ్ళవైపుకు తిరిగాడు. గభాల్న రెపిక సర్దుకొని, పిల్లను చంకవేసుకొని, లేచి పారిపొయ్యారు ఆ చెంచువనితలు. కోతులన్నీ చెట్లెక్కాయి. జుట్టుతల నిమురుకుంటూ మా ఫోటోగ్రాఫర్ దేవాలయ ప్రాకారంలోకి నడిచాడు. దేవాలయావరణలో చక్కటి కొలను. ఆ కొలను నిత్యయౌవన. ఆ నిత్యయౌవనాన్ని కాపాడేందుకు ఒక నందీశ్వరుడు తలవంచుకొని 'స్వాధికార ప్రమత్తత'కు లోనుకాకుండా తన పనేదో తాను చేసుకుంటున్నాడు. ఎవళ్ళపని వాళ్ళు చూచుకుంటే లోకమంతా మహానందిగా మారుతుంది. కాని లోకానికి 'ప్రశాంతత' చేతకాని పని.

ఆ కొలనుయొక్క స్ఫటిక వినిర్మలత. అందులోని చేపల రహస్య జీవితానికి దారుణమైన ఆటంకం. ముఖ్యంగా మత్స్యస్త్రీలకు చాటు, మాటు లేకుండా పోయిందని నా విచారం! అంతకంటె పెద్దబెంగ మరొకటి ఉంది. ఏ గద్దో వచ్చి అమాంతం ఒక చేపను తన్నుకు పోవటం కూడా కద్దు. ఏమైనప్పటికి ఆ చేపలు, కొలనుయొక్క నైర్మల్యాన్ని పొగడుతూ చేసే నిశ్శబ్దగీతికాలాపన ప్రతియాత్రికుని మనస్సులోనూ చిరస్థాయిగా నిల్చిపోతుంది. ఆ ముప్పది చదరపు అడుగుల కోనేరుచుట్టూ కోతులు విశ్రాంతి సుఖాన్ని అనుభవిస్తూ కాలం గడుపుతున్నాయి. కొలను లోతు ఐదు అడుగులు. కొలనునుంచి రెండు తూములద్వారా జలం బయటకు పోతూ ఉంటుంది. ఈ రెండుతూముల ద్వారా ఫలితంగా, కొలను వీసమంతైనా క్షీణించకపోగా, దాదాపు 4000 ఎకరాల భూమి సస్యశ్యామలంగా మారిపోయింది. మహానంది ఆవరణలో ఈ నీటిబుగ్గ ఒక పారిజాతం. అది కృశించదు. నైర్మల్యాన్ని కోల్పోదు. ఇది మనకు ప్రకృతి పెట్టిన ప్రసాదం. దీనికి నందిముఖం నిర్మించిన ప్రకృతిసౌందర్యారాధకుడు ధన్యుడు ప్రకృతిని వినియోగించుకోగలగటం ఏకొద్దిమందిమాత్రమే చేయగలిగినది—సాధింపగలిగినది.

ఆవరణలో పరమేశ్వరాలయముఖమంటపానికీ, ధ్వజస్తంభానికీ మధ్య ఉంది కోనేరు. ఆలయంలోని శివుని పాదాన్ని ప్రక్షాళన చేసినతర్వాతే, నంది ముఖంనుంచి కోనేరులోకి జలం వస్తుంది అని వినికిడి. శివపాద ప్రక్షాళన చెయ్యటానికిముందు ఎక్కడనుంచి వస్తుంది అని అడిగవచ్చు. అదే రహస్యం! ఆలయంలోని శివుడు మామూలు లింగమూర్తి కాదు. ఈ లింగమూర్తిచుట్టూ కొంత పురాణగాథ వుంది.

ఒకసారి శివుడు తపస్సు చేసుకుంటున్నాడట. రోజూ ఒక ఆవు వచ్చి ఆయనకు పాలిచ్చిపోతూ ఉండేదట. కొన్నాళ్లకి ఆయన చుట్టూ ఒక పుట్ట పెరిగిందట. అయినా ఆ గోవు వచ్చి పుట్టలోనుంచి ఆయనకు పాలిస్తూ వుండేదట. కొంపకి రోజూ క్షీణించిన పొదుగుతో వస్తున్న ఆవును చూచి గోపాలకుడు అనుమానించి, ఒకనాడు దాని వెనకాలే, దానికి తెలియకుండా వెళ్లాడట, వెళ్లి పుట్టకోవలలోకి ఆవు పొదుగపోవటం చూశాడు. చిత్రం అనిపించింది వాడికి. గబగబా పుట్టదగ్గరకు వెళ్లాడు. ఆవు బెంగ రుపడి పుట్టపైతిమీద కాలుపెట్టి తొక్కుకుంటూ పరిగెత్తింది. పుట్ట కొంత శిథిలమయింది. ఈ లింగమూర్తి ఆ శిథిలలక్ష్మీకాకతరంలో ఉన్నాడు. లింగం కిందకు చేతులు పోనిస్తే, కోనేరులోకి పోయే జలవాహిని అందుతుందా అని పూజారిని అడిగాను. "ఎక్కడ, కొన్ని నిలువుల లోతునగాని జల అంద"దని ఆయన చెప్పాడు. కొన్ని కొన్ని విషయాలను నమ్మి పెయ్యటమే కాని ప్రశ్నింపకూడదు. స్వామి సన్నిధిలో నందీశ్వరుడు మోర ఎత్తుకొని పడుకున్నాడు—కొత్త వృద్ధుడైనట్లు కనపడ్డాడు.

శివుడు, పార్వతి ఒకే కొంపలో ఉండటం లేదు. శివుని కొంప ప్రక్కనే పార్వతీ నివాసం

**శ్రీ జి. కృష్ణ**

ఉంది. కీళ్లిద్దరూ ఇలా విడివిడిగా ఎలా ఉండగలుగుతున్నారా అని నాకు దిగులు! పైగా శివుడు చీకట్లో నివసించటం—పార్వతిమీద కోపమేమో! కాని పార్వతి కొంపమటుకు వెల్తురులోనే ఉంది. దానికితోడు పార్వత్యాలయపు ముఖమంటపాన్ని, ప్రత్యేకంగా 'మయుడు' వచ్చి నిర్మించాడు. ఆడబ్రతుకే మధురం!

ఈ ముఖమంటపం, ఆంధ్ర శిల్పకళాచాతుర్యానికి ఒక సమగ్రచిహ్నం. శిల్పి సామాన్య శిలలనే తీసికొని, రత్నాలను సృష్టించాడు. నాలుగు అక్షరాల్ని పొందికగా రాయటం కష్టం మనకు. బండరాళ్ళకు జీవం పోయటం ఒక కళ. ప్రస్తుత కాలపరిస్థితులకు లోనై, మనం ఆ కళను విస్మరించినంతమాత్రాన, దాని ఉత్కృష్టతకు లోటులేదు. ఆ కళయొక్క ఉపయోగం ప్రశ్నింపబడవచ్చు. అలా అయితే దాన్ని ఎలా ఉపయోగంలోకి తీసుకొనిరావచ్చునో చూపించాలి. విమర్శించటం తేలిక. విమర్శించి, దోవచూపటం ధీరత్వం. మహాభారతాన్ని కొందరు విమర్శిస్తారు. అది అవివేకము. ఆ రోజులలో అవిధంగా రచించుట ఆచారము. చేతనైతే నీవు కొత్త పద్ధతిని చూపించు. కొత్త ఆచారాల్ని ప్రవేశపెట్టు. రేపటికి అవ్వి పాతబడతయ్యి. నిన్నటి ఆచారము నేటికి పూర్వాచారము. నేటికి, నిన్న ఎంతో, రేపటికి నేడూ అంతేకదా. నిన్నటిదినం బాగుండలేదని, దానిని కాలచక్రంనుంచి తొలగించలేముకదా. కాని రేపటిదినాన్ని మన కాలంలో లేకుండా చేసుకోటం తేలిక! నేటికి, 'నిన్న' పునాది. రామాయణంలో, ఆంజనేయుడు సముద్రాన్ని లంఘించాడని ఉంది. అది వాస్తవము కాదని ఊహించి, వాల్మీకిని బుద్ధిహీనుడనటానికి వీలులేదు. ఇష్టం ఉంటె వాటిని చదువు— లేకపోతే మానుకో. నా మిత్రుడొకడు ఈ శిల్పం మూలాన లాభమేమిటి అన్నాడు. లాభం ఉండే శిల్పం ఏదో చూపమన్నాను. అలాకాదు ఈ శిల్పాలు మారాలి అన్నాడు. నిజమే—మారాలి. కాని ఆ శిల్పి 'మారను' అంటే! ఆ శిల్పికి పువ్వుల బొమ్మలు వెయ్యటమే సరదా కాబోలు. లాంఛనప్రాయంగా ఈ ముఖమంటపపు శిల్పంలో, ఒక బూతుబొమ్మకూడా చేరింది. ఒక్కబూతు బొమ్మతోనే సరిపుచ్చటం గొప్ప విషయం. ఆ ఒక్క బొమ్మకూడా అసహజంగా లేదు. శిల్పుల పేర్లు ఆ మంటపంలోనే లభించాయి. వారు ఇద్దరు సోదరులట. అందులో ఒక సోదరుడు ఈ మంటపనిర్మాణం పూర్తి అవగానే మరణించాడట. ఇతని మరణం ఒక మాఘ అనుమానానికి కారణమయిందని నాకు మమ్మల్ని మహానందికి వేసుకువచ్చిన కారు డ్రైవర్ చెప్పాడు. రెండో శిల్పి జీవించే ఉన్నాడట. వారిది గుంపరమాని దిన్నె గ్రామము. వారిపేర్లు కీ. శే. చినవీరాచారి, వీరభద్రాచారి గారలు. సజీవుడైన ఈ శిల్పిని గౌరవించటం ఆంధ్రులధర్మం అని నాకు తోచింది.

మేము తెచ్చుకొన్న ఫలహారాన్ని కోతులు అపహరించాయి. నయమే! కారును నడుపుకుపోలేదు! తక్షణం బయల్దేరి మా కారు 12 మైళ్లు పరుగెత్తి నంద్యాల చేరింది. మా ఫోటోగ్రాఫర్ కెమేరాలో కన్న, నా మనస్సులో 'మహానంది దృశ్యం' బాగా పడిం దని నాకు గట్టి నమ్మకం.

## శ్రీనాథుడు

(10 వ పేజీ తరువాయి)

చూడ్డానికి దివ్య మందిరంలాగుండేది. చాలా బాగుండేది. ఎంత సేపున్నా యింకా వుందామనుపించేది.

నే: దాన్నంతా అట్లాగే వర్ణించారు. తమ కనకాభిషేకం కొన్ని ఒంటెలమీద కెత్తించి తగిన సిబ్బందినిచ్చి వెంట పంపారనుకున్నారే?

శ్రీ: ఆ, ఆ ప్రభువు దర్పలోపమేమాత్రం లేకుండా సన్నాహం చేయించారు. వచ్చిన సిబ్బందిని వినుకొండనుంచి వెనక్కు పంపాం.

నే: ఓహో! అక్కడికి మీ ప్రభువు వారి సిబ్బందీ వచ్చింది కాబోలు.

శ్రీ: మా ప్రభువు సిబ్బందీ రాలేదు, మరెవరూ రాలేదు. అక్కడి కొచ్చేటప్పటికి సిబ్బందితో నవసరం లేకపోయింది.

నే: అంటే?

శ్రీ: అంటే ఒంటెల కెత్తిన ధనమంతా ఒట్టిపోయిందన్నమాట.

నే: అదేమిటండీ, ఒంటెల కెత్తిన ధనమే అయిపోయిందా! ఆశ్చర్యంగా వుందే!

శ్రీ: మాకే మాశ్చర్యంలేదు. అయిపోక ధనమైపాయె, ఉంటుందా, ఎంతకాలముంటుంది!

నే: అట్లాగంటా రేమిటండీ! ఎవరైనా పది రూపాయిలొస్తే దాన్లో అక్కర్లేనట్టి ఒకటో రెండో వెచ్చపెట్టినా, మిగతాదంతా ఏదో తాకట్టుపెట్టుకుని రూపాయి కణాపడికి అప్పిచ్చి కొద్దికాలంలో అసల్ని బ్బడి చేసుకుంటారే, మీ రేమిటండీ అంత డబ్బైనే—ఒక సంస్థానం కొనదగ్గది-దాన్ని సుమారు మూడువందల మైళ్ళ ప్రయాణంలోనే వ్యయపరిచారు!

శ్రీ: ఓరి నీ వర్తశాస్త్రం వేత్తవే!

నే: కాదండీ, అట్లాగైతే నెట్లాగండీ?

శ్రీ: ఈవిషయంలో మాకు మీకు—అంటే మా కాలంవాళ్లకు మీ కాలంవాళ్లకు, - నాకు ఇతర్లకు, గొప్ప భేదాలున్నాయ్. విధవ డబ్బు కట్టనా, కుడవనా! సౌఖ్యాలు సంపాదించే వస్తువు ఉన్నప్పుడనుభవించడం, అయిపోగానే మళ్ళీ సంపాదించి అనుభవించడం మా మతం. తెల్లా డొచ్చింతర్వాత విధవ డబ్బు లెక్కెట్టేని విలువొచ్చి కూర్చుంటే లేవలేని కంకమ్మలంతా కడుపులు కట్టుకుని నాల్గు రాళ్ళు పోగుచేసి వాటిని చూచుకుని సంతోషించవ మేర్పడ్డది. మా కాలంలో, అంతకుముందు కాలంలో ధనమంటే యెంతవరకు గౌరవముండాలో అంతవరకుండేది. ఇంత విడ్డూర్యంలేదు. పైగా మానాడు బ్రాహ్మడి కడంటే అసలే విలువుండేదికాదు. కావలసిన గింజా కర్రా పాడి పంటా వుంటే చాలు. సాధారణంగా ఎక్కువుంటే లేదన్న వాడికి, అతిథి అభ్యాగతులకు పెడ్తూండేవాడు. సొంత భూముల్లాకుంటే యే నాల్గు ముక్కలో చదువుకుని, యే రాజునో షాహుకార్నో అనుసరించి, వారు కుటుంబానికి, చుట్టాలొచ్చినపుడు చుట్టాలకు అక్కర్లకు నిచ్చేవాటితో కాలక్షేపం చేసేవారు. టూకీగా చెప్తున్నా. మాకు జరుగుబాటే ప్రధానం గాని ధనార్జన ప్రధానంకాదు.

నే: అట్లాగైతే కృషికి ప్రోత్సాహమేదండీ?

శ్రీ: మీ సిద్ధాంతాలు బంగారంగాను! కృషికి ప్రోత్సాహ మేవిటి? ధన ప్రోత్సాహం లేకపోతే కృషి సాగదూ? వ్యక్తిని ప్రోత్సహించడానికి యశోవాంఛ చాల్దూ? మన శాస్త్రజ్ఞులెందరికాదు!

నే: సరే ప్రకృతం.

శ్రీ: ఏముంది, నే నట్లాటివాణ్ణి. నా కింతెందుకని ముందే అనుకుని వెంట వచ్చిన శిష్యులకు, సిబ్బందికి తగ్గ సౌకర్యాలు మిన్నలైన వమరుస్తూ, నా సుఖం చూచుకుంటూ, పాత్రులని తోచిన అడిగినవాండ్లకల్లా యిస్తూ దార్లో నక్కడక్కడ యీశ్వరుడి పేరుతో దానాలు వరైరా చెస్తూ వచ్చా. దొనకొండ చేరేటప్పటికే అభిషేక ధనమంతా పోవచ్చింది. వినుకొండ మకాంలో మిగతాదైంది.

నే: చిత్రంగా వుంది! కుటుంబం గతో?

శ్రీ: కుటుంబ మేమిటోయ్! నా భార్య ఒక్కతే: నాకు పిల్లల్లేరు. అథవా తామరతంపరగా సంతాన ముండనుకో, ముసలి ముతకా వున్నారనుకో, ఎందరున్నా—లేదటోయ్ మా ప్రభువు! ఆయన పోషించడం లేదటోయ్. పోషించట్లోయ్! వారి ఆస్థానంలో కవికి కనకాభిషేకం జరిగిన సంతోషం, గౌరవం వారికీ నాకూ చాలు. ఆ విధవ డబ్బును దాచి, పెంచి యేంచెయ్యాలి?

నే: ఎక్కువ కావలసి వస్తే, మీ ప్రభు వియ్యలేద్ది...

శ్రీ: సరి ప్రశ్న! మళ్లీ వెళ్తా మీ మాటంకొక దిక్కుకు, తెస్తాం విధవ డబ్బు. చెత్త, ఎడంకాల్తో పోగుచేస్తాం.


నే: మీతో మాట్లాడలేనండీ!

శ్రీ: మీకంతా నావంటివాడు వ్యర్థుడుగా కనిపిస్తాడు. అది మీకర్మం; మీతో సంపర్కం నాకర్మం!

నే: ఎంతమాటన్నారు! అయితే, తమ ద్రాక్షారామయాత్ర విషయం—

శ్రీ: అబ్బ! వదిలేట్టులేవే? రేపు రా, మళ్ళీ మాట్లాడుదాం.

నే: చిత్తం వస్తా: (నిష్క్రమణ)




ఒరిస్సా. నైజామ్‌డామినియన్సు. ఆంధ్రజిల్లాలు.
తమిళనాడులకు ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు,
బరంపురం. విశాఖపట్నం. తెలినాగ మదుర.

(Jai Hind Publicity)

## గొప్పవారితో గుసగుసలు

# శ్రీనాథుడు

కీ॥ శే॥ శ్రీ వారణాసి శ్రీనివాసరావు

[వెనుకటివిధానంలోనే శ్రీనాథుడు; నమస్కరిస్తూ నేనూ ప్రవేశం]

నే : శేవురా, వస్తూ నన్నారే; ఆ యాత్రా విషయ మేమిటండీ?

శ్రీ : ఏముందోయ్? ద్రాక్షారామం మహా క్షేత్రమని తెలుసు. భీమేశ్వరస్వామి దర్శనంచేసు కొద్దామని వెళ్లివచ్చా.

నే : వారి దర్శనమే కాకుండా మరొకరి దర్శనంగూడా...

శ్రీ : ఆ చేసుకున్నా. ఆయనపేరు సాంప రాయలు. ఆయన బిరుదనామాల్లో ఎందుకనో త్రిలింగాధీశుడని ఒక టుంది. వెళ్లింతర్వాత ప్రభువును చూచి, సభ చేయించుకు రావడ మాచారం. అందులో సార్వభౌమ బిరుదు గూడా వచ్చె. దాన్ని నిలబెట్టుకోవద్దూ?

నే : చిత్తం. సభలో వాక్యార్థం చేసారా?

శ్రీ : చెయ్యడ మేమిటి? కోనసీమ మహాఫల సంతమైంది. గింజ ఊరికే చల్లితే పంటౌతుంది బ్రాహ్మణులకు బోలెడు గ్రహారా లున్నాయ్. ధనసంపత్తితో కుదిర్న విశ్రాంతివల్ల వాండ్లంతా బాగా చదువుకుని పండితులై వుంటారు. చదువు రాని శుంఠ కలికానికి దొరకడా సీమలో. సభలో నన్ను దుయ్యబట్టుకున్నారు. మొత్తానికి నెగ్గొచ్చా.

నే : తమ కేం పారితోషికం సమర్పించారా ప్రభువులు?

శ్రీ : నాకూ, కూడా వచ్చినవాండ్లకూ తృప్తి లేకొండా విలువగల వస్త్రాలు, ఆభరణాలు, కొంతరొక్కమిచ్చి మర్యాద చేసారు.

నే : కస్తూరిమాటో?

శ్రీ : అరి దానికథా కావలసిందే! ఆ ప్రాంతము మహామంచిది. చూడ్డాని కందంగా వుంది. వెళ్లా, చూశా, వేశ్యవాటికే వుందోయ్ స్వర్గంలాగా. చూచేటప్పటి కేముందీ! ఆ ముండలకు రొక్కం, ఆభరణాలు పనికిరావు అంత మదించున్నారు. కస్తూరి కావలెనట. వట్టి బెమ్మిగాణ్ణి ఎక్కడ తెచ్చేది. కాబట్టి వెళ్లి రాజునే అడిగా, యిచ్చారు.

నే : 'త్రిలింగాధీశ, కస్తూరికా, భిక్షాదానము సేయరా—' అని యేకవచనం ప్రయోగించారేం?

శ్రీ : రెండు కారణాలు: ఆయనగారు మొన్న మొన్ననే రాజ్యాని కొచ్చారు. వారికి ఇరవై యేదేండ్లుంటాయి. మన సంగతంతా విన్నారు కాబోలు, చూడగానే "స్వామీ! మాకంటే పెద్దలన్నివిధాలా. మేం వట్టిరాజులం. తమరు కవిసార్వభౌములు. మాపట్ల పుత్ర వాత్సల్యం కటాక్షించా"లన్నారు. బహువచనం ప్రయోగిస్తే పలకకుండా మంత్రిచేత 'ఏకవచన'మని ముమ్మారనిపించారు. మరొక కారణం: మేం సార్వభౌములం; ఆయన వట్టిరాజు— అట్లాటప్పు డాయన్నే మనాలి.

నే : అవగాహనైంది. కృష్ణదేవరాయల వారికి మీరే దారి చూపారా? ఆముక్తమాల్యదలో రంగడు పాండీశు, పాండీని దివారామని పాంస్య చక్రవర్తి నంటారు!

శ్రీ : ఇట్లాటివి సహజంగా తోస్తాయ్. రాయ లొక మహాచక్రవర్తిపాయె. ఆయన కా వాక్కు సహజంగా వస్తుంది. దేశాచారం కూడాను.

నే : నిజమేనండోయ్? మా కాలంలో దత్తమండలంవాండ్లు, దక్షిణాదినున్న తెలుగువాండ్లు ఎంతవారైనా వాడువాడు అంటారు. మా కట్టమంచి రామలింగారెడ్డిగారు పరోక్షంలో ఎవరైనా వాడు అంటాడు! తర్వాత (కొంచెముండి) తమరు పల్నాడెందు కెళ్ళారు. అక్కడి రాజులెవరైనా చూడ్డాని కెళ్లారా?

శ్రీ : ఓబ్బ! పల్నాడులో రాజు లెవరున్నారు. దాన్లో చాలాభాగం మా ప్రభువుది. మిగతాది యెవరెవరో చిల్లరరాజుల్ది. ప్రభు దర్శనాపేక్షతో వెళ్లలా పల్నాడు. ఆ సీమలో మా చుట్టా లున్నారు. వాండ్లను, దేశాన్ని చూచినట్లౌతుందని వెళ్లా.

నే : తమ రక్కడ చెప్పిన చాటువుల్లో విషయ మంతా నిజమేనా?

శ్రీ : నిజమేనా? నెమ్మదిగా అంటావేం! నిజమా నిజమున్నరా? బాగుండ దా దేశము లేమన్నా అనుకుంటా రని పట్టిపట్టి చెప్పాగాని అంతచెట్టదేశం మోటదేశం ఎక్కడా వుండదను కుంటా. నా గ్రహచారంవల్ల యెండాకాల మొచ్చిందా యాత్రలో. కొన్ని వూళ్ళలో మంచి నీళ్ళుగంగ దొరకందే! ఎంత సుకుమారైనా మోటపన్లే చేస్తారే? అయితే ఒకటుంది, నేల బహుసారవంతమైంది. సకాలవృష్టి వుంటే సుభిక్షమైన దేశమే. మునుపు అంటే, పల్లవ రాజులు పాలించినప్పుడు. అట్లావుండి వుండ దనుకుంటా. కాలవిపర్యాసంవల్ల నీ వ్యత్యాస మేర్పడుండాలి.

నే: అయుండొచ్చు బహుశా, మా కాలంలో భూగోళ శాస్త్రజ్ఞులు కొన్ని కారణాల్చేత సుభిక్షదేశాలు పరప్రస్థా యని, పర్రలు సుభిక్షాలౌతా యనంటారు. అట్లాటి ప్రదేశాల్ని కొన్నింటిని సహేతుకంగా నిరూపించారు. అయితే పల్నాటి వీరచరిత్ర తమరు చెప్పిందేనా.

శ్రీ: ఏమిటోయ్, నా వాక్కట్లాటి విషయాలకు దిగుతుం దనుకున్నారటోయ్! అంతేగాక "ద్విపద కావ్యంబు ముదిలంజ దిడ్డికంత" అనే వాణ్ణి దాన్ని వ్రాసుంటా ననుకుంటారా? ఆ కథేనా చేతబడ్తే యే కావ్యం బయల్దేరేదో యెందు కనుకోరు. నా పేరు పెట్తే కథకు ప్రచారం వస్తుందని యెవడో చేసాడేమో. ఆ కథ విన్నానుగాని నన్నదే కదపలాక పోయింది

నే: అట్లాగాండీ—అనక—తమ కాలంలో సర్వజ్ఞ సింగమనీ డనే రాజవరు లుండేవారే; వా రెంతవారండీ!

శ్రీ: ఎంతేమిటి, గట్టివారే, గొప్ప సంస్థానాధీశ్వరులు— పెద్ద పేరు కలవారు; చదువుకున్నవారు.

నే: చదువుకున్న వా రంటారేం—మహా పండితు లని ప్రతీతి.

శ్రీ: కాకేం పండితులే, రావువారు. వెలం వారి నీటుగోటూ అంతా వుండేది వారికి. వారి కెట్లాగైనా మమ్మల్నొకసారి తమ వద్దకు రప్పించు కోవా ల్నని వుండేది.

నే: (చిరునవ్వుతో) ఉంటే వెళ్ళొచ్చారుగా.

శ్రీ: అ—మా అనవేమా రెడ్డిగారికి వారికి యేమాత్రం సరిపడేదికాదు. ఒకరొకర వమానించు కోవా లని కనిపెట్టుకుండేవాళ్లు. ఒకర్ని విసా ఒకర్ని పొగిడ్తే స్తోత్రపాఠకుని పంట పండేది. ఏదో పొలిమేర తగాదా తీర్చడానికి నామీద వారికి గౌరవ మని మా దొర పంపారు! వెళ్లా. ఆయన్ను తెగపొగిడా. దాంతో పనైంది.

నే : దాంతో మీ రెళ్లిన పనేగాదు, ఆయన పనికూడా అయిందన్నారే.

శ్రీ : (ముసి ముసి నవ్వులు నవ్వుతూ) అట్లాగే. పొగి డొచ్చా ననేటప్పటికి మా ప్రభువు తారామండల మంటారు కోపంతో. ఆయన్ను శాంతి పరచడానికి దేవీకటాక్షంవల్ల ఆ స్తోత్రపద్యాని కింకొ కర్థం నే ననుకోకుండా అమిరుంది.

క. "సర్వజ్ఞ నామధేయము
శర్వునకే రావుసింగ జనపాలునకే
యుర్వర జెల్లును నితరుని
సర్వజ్ఞం డనుట కుక్క సామజ మనుటే.

సింగరాజు స్తోత్రం జనపాలునకే వెనుకటి వాక్యాల్తో నన్వయిస్తే వుంది. జనపాలునకు ఏ యుర్వర జెల్లును అంటే ఆయన నిరసన అమరుతుంది. దాంతో మాదొర శాంతి చారు. మొత్తానికి మనమటుకు స్తోత్రాని కక్కడా, నిరసన కిక్కడా బహుమానాలు లభించాయి.

నే : ఆకోపం మనస్సులో పెట్టుకొనితమర్ని చివరకవమానం చేసారని, నగిరివాకిట్లో నల్లగుండు వీపుమీద మోయించా రని అంటా రేమిటండీ?

శ్రీ : హాహాఁ! అదంతా వట్టి మాటోయి పాపం! జరిగిందిచెప్తా విను. మా వాండ్ల పోరు బడ్లేక నే నొక భూమి సంపాదించా కృష్ణాతీరాన. ఏ యాత్రలోనో డబ్బు మిగిల్తే బొడు పల్లెనేవూళ్లో నొకావులమందను పెంచడ మారంభించా. ఆభూమి సింగమరాజుగారి సంస్థానంలోది.కృష్ణవరదొచ్చి పంటను వరసగా రెండేండ్లు పాడుచేసింది. దానిమీద సుంకం బాకీపడ్డది ఏడుమార్ల టంకాల్దాకా. పోనీ గొడ్ల నమ్మి చెల్లిద్దామనుకుంటే గాల్లుతగిలి మందకైంగర్భమైంది. డొక్క శుద్ధిగాని ఒక భ్రష్టకారి ముండాకొడుకు నెక్కడినాణ్ణో అపాలకున్న వూరికధికారిగా నియమించారు. అ ధండా లుడు క్రొత్తగా వచ్చాడు కాబట్టి,పని బాగా చేస్తున్నా డనుపించు కునేందుకు,-ంతా వద్దంటున్నా వినకుండా నన్ను బలవంతంగా పట్టు కెళ్లాడు. రాజధాని రాత్రి రెండు ఝాములకు జేరాం. తెల్లారే టప్పటి కల్లా నే నెంత చెప్పినా వినకుండా నా కమర్యాద చేశాడు. నేను కాలానికి కట్టుపడి ఆ పద్యం చదివా. అప్పుడే నిద్రలేచిన శ్రీవారదివిని మేడ దిగివచ్చి, సాష్టాంగపడి, నన్ను విడిపించి సుంకం రద్దుచేసి ఆ -ధికార్ని కొలువతీసేయించి, నా కా భూమి నగ్రహారంగా యిచ్చారు ఇదంతా మాసిపోయినా భుజమెక్కిన నల్ల గుండే మిగిలింది. పాపం! మన ప్రభువు లింగిత జ్ఞులు; ఉదారులు. బ్రాహ్మణ్ణట్లాగవమానించరు; అందులో నావంటి వాడి కట్లాటి నీచదండన నెన్నడూ విధించరు.

నే: నిత్తం అదొరాత్భుర్యాని పకుత్వమాదానికి కారణం? మాకు తెలీదు. మీ పద్యం చదివినప్పుడల్లా మాగుండెలవిసిపోయి వొళ్లుమండి పోతూంటుంది. ఇక తమ కవిత్వ విషయం కొంచెమడుగుతా సెలవిస్తారా?

శ్రీ : ఏమి టది?

నే : ఏనుగ్గున్నకు మల్లే నడిచే ధార తమకెట్లా గమిరింది?

శ్రీ : దానికి నేనేం జెప్పనుగాని నీ విప్పుడడుగుతుంటే జ్ఞాపకమొస్తూంది. నాకు భారతకవు లందర్లో నన్నయకవిత్వ మంటే విపరీతాభిమానం. సాధ్యమైనంతవరకు వారికి మల్లే వాక్కును సవరించుకోవాలని చిన్నప్పు డనుకునేవాణ్ణి. రానురానా మాటే మరచిపోయి కవిత్వం చెబుతున్నా. అందువల్ల అంతా కాకపోయినా కొంతైనా నా ధారాశత అమరిందేమో!

నే : చిత్తం, ఐవుండొచ్చు. తమ పద్యం జ్ఞాపక మొస్తూంది 'నెట్టుకొని కొలుతు నన్నయభట్టారకు' దాన్లో చెప్తున్నా మనుకోకుండా చెప్పా రనుకుంటా. అయినాక, చాటువుల్లో చమత్కారం గ్రంథాల్లోకూడా అక్కడక్కడా చూపించా రనుకుంటా.

శ్రీ: ఆ అది నాకే గాదు ,కవిత్వం చెప్పే ప్రతివాడికీ తప్పదు. ఎంత వద్దనుకున్నా మానవ కృషి కొంతవరకు శీలా న్ననుసరిస్తుంది. చమత్కారసంభావనాలక్షణం కవిత్వంలో తప్పక కనుపిస్తుంది.

నే : అయితే,తిక్కనగారి శైలి కొంత కటువుగా మోటగా వుంటుంది కదా, వారు విరసులంటారా? మోటవా రంటారా?

శ్రీ : చు చు చు—విచారించకుండా అనే శావు. తిక్కనగారిశైలిలో నీ వనుకునే కటువు మోట తనం శీలలక్షణం కాదు వారు నియమించుకున్న భాషాలక్షణం. ఆనాడు తెలుగు లట్లా వుండేవి. సంస్కృతం వాడి వాటి కటుమదనం, మోటదనం సవరించుకోకుండా వారు వాళ్ళేవాడి నీచేత నా మాటనుపించుకున్నారు. తెలుగు లిప్పటికీ చాలావర కట్లాగే వున్నాయ్. నేను నన్నయపంథ ననుసరించి నీ విమర్శ తప్పించుకున్నా.

నే: చిత్తం బాగుంది! అవతల తమకు వ్యాకరణశాస్త్ర మభిమానశాస్త్రమా?

శ్రీ : నేను నేర్చిన శాస్త్రాలన్నీ నా కభిమాన శాస్త్రాలే. ఎందు కట్లా గడిగావ్.

నే : తమ పద్యాల్లో నక్కడక్కడ వ్యాకరణ పదాల్నే వాడా రందుకని అడిగా.


శ్రీ : ఎన్నిచోట్ల నట్లా వాడాన్లే, ఎవరూ చేయనిపని ఆ కొన్నిచోట్లనైనా చేసానన్న మాట కాని. దాన్లో నొక సొగసుంది. అర్థం తక్కువైనా ఆడంబరంజేసి, పాండిత్యాన్ని ప్రకటించవచ్చు. శ్రీహర్షుడుచూడు—నా కాయనంటేఅభిమానం—"గమికర్మీకృత నైక నీవృతః" అన్నాడు. మహాను భావుడి కీ మాయ చేయడమెంత అభిరుచో నని ఆంధ్రీకరణంలో గమికర్మీకృతనైక నీవృతుడనై యున్నా. క్రీడాభిరామరచన్లో అట్లాగే మనమూ వ్రాద్దామనుకుని 'లేత బొమ్మంచుం గెంజిమరాకు మోవి జిశిధాత్వర్థం బనుష్ఠింతునో' లో జిశిధాత్వర్థం బని ప్రయోగించా. వాట్లో చమత్కారం వట్టి మాటలగారడీ. అదొక గొప్పవిషయంగాదు, పదిమందినీ అబ్బా! అనుపించినా.

నే : ఎంత తేలిగ్గా దాటేసారండీ మాకాలం వాండ్లయితే మాకంటే ఘను ల్లే రనేవాండ్లు.

శ్రీ : నాయనా, అట్లా అనుకోవడం సహజమే. సామాన్యశిక్షలేక లేకేదన్నా లభిస్తే పట్టపగ్గా లుండవ్.

నే : వాస్తవం. తమరు తెలుగు వ్రాస్తూ వ్రాస్తూ సంస్కృతంలోకి దూకు తారేం?

శ్రీ : నే దూకడమేమిటోయ్! సంస్కృతమే నా వాక్కు నలమికొని వస్తూంటే వద్దనడమెట్లా! దానికి పూర్వజన్మవాసన చిన్నప్ప




నెరసిన వెంట్రుకలఔషధము

రంగు పూయవక్కరలేదు. ఆయుర్వేద చికిత్స. తెల్లని. రంగుమ మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమైయుండిన రూ 2-8-0; మధ్యరకమైయుండిన రూ 3-8-0, పూర్తిగా యుండిన రూ 5-0-0.

గమనింపు:-ఇది మెదడుకు కంటికి మంచి పోషణ విచ్చు ఔషధము.

Shri Behar Ayurvedic Pharmacy
(A.M.) P O Begu Sarai (Monghyr)

ట్నుంచి ఆ భాషలో చేసిన కృషీ కారణాలు. నీ జీవితాన్ని పరీక్షించుకో-నీ కదైనా అభిమాన విషయముంటే అది నీవేం జేస్తున్నా నేనన్నా నని వస్తూంటుంది.

నే: (కొంచెముంకి) నిజమే నండోయ్! నాకు విజయనగర సామ్రాజ్యమన్నా, దాని శిథిలరాజధాని నేటి హంపీయన్నా మహా అభిమానం. నేనేజ్ఞైనా దాని విషయమెత్తకుండా వుండలేను.

శ్రీ: అయితే వట్టి తెలుగులోమటుకు నడప లేదా? ఇట్లాటి పద్యాలెన్నో వున్నాయ్. నా గ్రంథాల్లో—

"ఎట్టుపురాణము ల్పదియు
నెన్మిదె; కూర్చితి వెట్టు వేదము
ల్బట్టిది చెర్పరించి; నుశి
కాననము సాం పెపలార భారతం
బెట్టు రచించి తీవుఋషి;
వెట్టయిరొక్కదినంబు మాత్రలో;
బొట్టకు లేక తిట్టెదవు
పుణ్యగుణంబులరాశి కౌశికా"

నే: కెమరు తిట్టెదవు అంటే జ్ఞాపకం వచ్చింది. తమరు తిట్టు కవిత్వం జెప్పారా యెప్పుడైనా.

శ్రీ: ఛీ! విధవపని! నేనిద్దానేమోనని అంతా రుషికేవాండ్లుగాని, నా నోట నది వచ్చేదికాదు. అయినా, నాకేం కర్మం ఆ భ్రష్టకవిత్వం చెప్ప డానికి, సర్వవిధాల ఆంధ్రలోకం నేనెట్లాంటి వాణ్ణైనా బ్రహ్మరథం పట్టూంటే. అట్లా గౌరవించకుంటే చెప్పేవాణ్ణనికాదు. నాకది చాలా నీచకార్యంగా అగుపిస్తుంది. మనల్ని మెచ్చుకునేవాళ్లుంటారు. అది వాండ్లవాండ్ల అభిరుచులను బట్టివుంటుంది. మెచ్చుకోలేదని, మెచ్చి వేకతోలు కప్పలేదని, పనదిట్టడం సత్పురుషలక్షణమా? బ్రతికున్న నాల్గురోజులు మంచివాడనుపించుకోవటం మంచిదా, బ్రతికున్నన్నాళ్లు ఎప్పుడు చస్తాడా అని, చచ్చింతర్వాత చచ్చాడ్రా, పీడ వదిలిందిరా అనుపించుకోవటం మంచిదా?

నే: అంటే, తిట్టకవులంటే మీకు నిరసనన్న మాట.

శ్రీ: వారిశైలి యిష్టమేగాని, నియమ బద్ధమై వారు చెప్పిన తిట్టుకవిత్వం నాకు మంట. వారి గొప్పతనాన్ని కవిత్వవిషయంలో నే వర్ణిస్తూ ఒక సీసపద్యం చెప్పి జ్ఞాపకం కూడాను.

నే: ఔను. జ్ఞాపకి వచ్చింది. ఒక్క సందేహం: తమ గన్నతికాలం వాకొగ్ద్ధలు చేస్తూ, దిగ్విజయాలు చేస్తూ అనర్గళకవితాధాటనగుపరుస్తూ తమ యెదుట నెవరూ నిల్వజాల కడలిపోయేట్లు ప్రవర్తించారు. చివర కవితారసమాప్తివేళ మాశక్తి సామర్థ్యాలను స్వర్గంలో గూడా ప్రదర్శించక పోతామా అన్నట్లు 'దివికవివరుగుండియలుద్దురనగ నరుగుచున్నాడు శ్రీనాథుడమరపురికి' అన్నారూ? అంత గర్వమెందుకండీ పెద్దలకు?

శ్రీ: మీకాలం వాళ్లతో చావొచ్చిందోయ్! మీకు తోచిందే మతంగాని యితరాలైమనుకుంటూ రోజైనా విచారించరుగా! ఆంధ్రంలో వాడుకలో ఒక వాక్యముంది 'నేనన్నేనే మనిషికా' నని. దాన్లో అర్థం గర్వమా, వాక్చాతుర్యమా? నీ దొస్తన్నాడ్రో బాబూ, రేపట్నుంచి మన భరతం పడతాడని బృహస్పతి. గుండెల్లో రాయి బడేట్లు వెళ్తున్నాడంటే, దాన్లో చమత్కారమే ప్రధానలక్షణంగా పరిగణించాలి. అంతేగాని బృహస్పతంత మహనీయుడు తనకు ఝడుస్తాడనుకునే వట్టివాడా యీ శ్రీనాథుడు? నేనెన్నిజన్మలెత్తినా ఆ మహాత్ముణ్ణి తేరిచూడగలనా?

నే: చిత్తం; నాకర్థం సరిగా గాకన్నా క్షమించండి. నాకిక సెలవు పుచ్చుకుని వెళ్లినస్తా. ఈ రోజే ప్రయాణమై వెళ్లి, త్వరలో తమ బావగార్ని కలుసుకోవాలి.

శ్రీ: సరే, వెళ్లిరా; ఆయనతో ఎట్లా మాట్లాడావో జాగ్రత్త! వట్టి అమాయకుడు, పరమభక్తుడు, నిర్లిప్తుడు.

నే: చిత్తం. నొచ్చుకోకుండా...

శ్రీ: నొప్పికేముంది. పాపం ఆయన చేసింది. సింగమనీ డాయనకుచేసిన మహోపకారాని కాపంతెత్రభువు చక్కగా అనుభవించాడు. దివంగతుడైనాడు; వెల్లాండ విశిచివారి వంశం వేంకటగిరి చేరాల్సొచ్చింది. సరే వెళ్లిరా.

[నిష్క్రమణం]

# "నియంతృత్వాల్లో విభేదాలు"

శ్రీ వేలూరి సహజానంద

డిక్టేటర్లు 20 వ శతాబ్దానికి పూర్వమూ ఉన్నారు. ప్రభుత్వ-చరిత్ర ఆదినుంచి డిక్టేటరు షిప్ ఏదో స్వరూపంలో సింహాసనంపై అధిష్ఠిస్తూనే ఉంటోంది. దేశంలో ఓ విప్లవం చెలరేగాక, వెనవెంటనే 'పార్లమెంటరీ' వ్యవస్థ కూలి, నియంతృత్వమేర్పడటం జరుగుతోంది.

'స్వాతంత్ర్యము, సమత్వము, సౌభ్రాతృత్వము' కోసం విప్లవధ్వజం ఎగురవేసిన ఫ్రాన్సుకు నెపోలియన్ డిక్టేటరయ్యాడు. చక్రవర్తి లూయీ, రాణికి మరణశిక్ష విధించిన దేశం నెపోలియన్‌కు కిరీటం పెట్టింది.

పూర్తి సామీప్యం లేకపోయినా టర్కీ స్వాతంత్ర్యస్థాపకుడు కెమాల్ అటార్కు నియంత అయాడు.

1939 వరకు పోలండు, రుమేనియా... దేశాల్లోనూ డిక్టేటరుషిప్పే అధికారంలో ఉంది.

అయితే ఈ శతాబ్దంలో డిక్టేటరుషిప్పులు జర్మనీ, ఇటలీ, రష్యాల్లో— ఈ మూడుదేశాల్లోనే బాగా బలపడి స్థిరపడ్డాయ్.

డిక్టేటర్లు అనగానే హిట్లరు, ముసోలినీ, స్టాలిన్ గుర్తుకు వస్తారు.

1919-39 సంవత్సరాలకు మధ్య ఈ ముగ్గురిని ఒకే కూటంగా ఎంచేవారు విమర్శకులు— ముఖ్యంగా టోరీ-విమర్శకులు. వీరితోపాటు 'పాసిఫిస్టు'లు (యుద్ధవ్యతిరేకులు).

అంతేకాదు వీరిలో కొంతమంది హిట్లర్, ముసోలినీలకంటె స్టాలినే ఎక్కువ దుష్టుడని; నాగరికతకు శత్రువని; పాశ్చాత్య, 'క్రైస్తవ' సంప్రదాయానికి పూర్తి వ్యతిరేకి అనీ కూడా తీవ్రంగా విమర్శించేవారు. ఇంగ్లీషు ప్రభువుల్లో (లార్డు) ఒకాయన ఇలా తీవ్రంగా, అతి తీవ్రంగా విమర్శిస్తూ ఉండగానే రెండవ యుద్ధపు రణభేరి మోగింది. పాపం ఆయన వెంటనే సైన్యంలో చేరి, స్టాలిన్‌కంటె నాజీ మనుకున్న హిట్లర్ సైన్యాలనే ప్రతిఘటించవలసివచ్చింది. దేశభక్తితో యుద్ధాని కురికిన ఆ ప్రభువు చివరకు యుద్ధభూమిలో చనిపోయాడు.

యుద్ధంవచ్చేదాకా హిట్లర్, ముసోలినీలే మిత్రులనుకున్నాడు. అలా అనుకుంది ఆయన ఒక్కడే కాదు. వారిలో కొంతమంది యుద్ధంలో చనిపోయారు. ఇంగ్లండులో హిట్లర్ కురిపించిన అగ్నివర్షంలో భస్మమైపోయారు. జీవించి ఉన్నవారు తమ మానసిక దృష్టి ఎంత భ్రాంతిలో చిక్కుకుపోయిందీ, రక్తపాతంలో స్పష్టంగా చూడగలిగారు.

19 4 లో లాయడ్ జార్జి ఇలా ప్రకటించాడు:

"మానేస్తంగా జర్మనీని ఆహ్వానిస్తాము"

హిట్లరు ఆ ఆహ్వానానికిచ్చిన జవాబుకు ఇంగ్లండింకా తెప్పరిల్లుకోలేకపోతోంది.

రెండు యుద్ధాలమధ్య కన్సర్వేటివ్ నాయకులు, యుద్ధవ్యతిరేకులు...వీరందరూ అవలంబించిన విధానంవల్ల హిట్లరుకు తగిన అవకాశం, వాతావరణం లభించటమేకాక, యుద్ధసంపత్తికూడా లభించింది.

ఇంగ్లండు పెట్టుబడిదారుల్లో ఓ ప్రముఖుడు సర్ ఆర్థర్ బాల్ఫోర్ స్పష్టంగా చెప్పాడు.

"జర్మన్ దేశస్థులు మళ్లీ యుద్ధం చేస్తారా? ఆ విషయంలో సందేహం ఏమీ లేదని నా అభిప్రాయం. అంతేకాదు, ఒకనాడు వసం వారికి ఆ యుద్ధసంపత్తి చేకూర్చవలసివస్తుం దని కూడా నాకు తోస్తోంది."

ప్రభుత్వ ప్రతినిధులు (1919-'39 మధ్య కన్సర్వేటివ్‌లే ఎక్కువగా ప్రభుత్వ బాధ్యత వహించారు), రాజకీయ పండితులు, యుద్ధవ్యతిరేకులు...వీరి ప్రచారంమూలంగా నాజిజమ్, ఫాసిజమ్‌లకు యూరపులో, ఇంగ్లండులో సత్కారం లభించింది. అంతేకాక పెట్టుబడిదార్ల సహాయంకూడా సిద్ధించింది. హిట్లర్, ముసోలినీలు తమకు అంగబలం, అర్థబలం లభించినాయని మురిశారు. కన్సర్వేటివులు, వగైరా, హిట్లర్ ముసోలినీలద్వారా స్టాలిన్‌కు సంకెళ్లు బిగించవచ్చుననుకున్నారు.

ఇట్టి మూఢత్వంమూలంగా తర్వాత ఎంతో విపత్తుకు అవకాశం ఏర్పడ్డది.

నాజిజం, ఫాసిజం, కమ్యూనిజమ్; హిట్లర్, ముసోలినీ, స్టాలిన్...అంతా దుష్టవర్గం!

ఈ ముగ్గురికీ, ఈ మూడు సిద్ధాంతాలకు లక్ష్యాలు వేరు...పూర్వయుగాల్లోవలె, ఓ వ్యక్తి సర్వాధికారం తన పరం చేసుకొని, అధికార తృష్ణతో విజృంభించినట్టే ఈ ముగ్గురూ కూడా వ్యూహాలు పన్నుతున్నారని భ్రాంతిపడ్డారు.

నాజిజం, ఫాసిజంలకు, కమ్యూనిజానికి పోలిక ఎక్కడైనా ఉందా!

అయితే 'నాజిజం ఫాసిజంలతో చేరమడవచ్చు. కమ్యూనిజంతో రాజీలేదు' (జె. డి. చాంబర్సు) ఈ ప్రవృత్తితోనే కన్సర్వేటివ్ మేధావులు, నాయకులు ప్రవర్తించి ఉంటారు.

మొదటి యుద్ధంమూలాన, తర్వాత ఒడంబడి కలహాలంగానూ బాగా దెబ్బతిన్నదని, జర్మనీకి సానుభూతి చూపించినవారు హిట్లర్ విజృంభణ చూసి విస్తుపోలేదు. సామ్రాజ్యవాదులైన తమ జోలికి రాకుండా వుంటే చాలు. జర్మనీ తన పూర్వ ప్రతిభతో మళ్లీ సామ్రాజ్యాన్ని నిర్మించుకోవద్దూ? అలాగే ముసోలినీ.

కాని ఇక్కడే ఈ ఈస్టు-ఇండియా-కంపెనీ-సామ్రాజ్యవాదులు పూర్తిగా పొరబడ్డారు. ఏదో ఒక్క పోలండు, ఆస్ట్రియాను ఆక్రమించి, అక్కడితో హిట్లరు టాంకులు ఆగిపోతాయనుకున్నారు. ఓ అబిసీనియా అమాయక ప్రజలపై బాంబులు కురిపించిన ముసోలినీ విమానాలిక ముందుకు ఎగరక, రోముకు మళ్లుతయనుకున్నారు. హిట్లర్, ముసోలినీలకు భూదాహం హద్దులతో ఆగదు. ఊరికే ఇతర దేశాలను తమ అధీనం చేసుకోటమే కాదు వారి లక్ష్యం.

ఇంతవరకూ మానవకోటికి అభ్యుదయ మార్గాన్ని సూచిస్తున్న సిద్ధాంతాల నరికట్టి వాటి స్థానే తమ స్వజాత్యహంకార సిద్ధాంతాన్ని స్థాపించి, యావత్ ప్రపంచ ప్రజలనూ ఈ ఉత్తమ జాతులకు 'జోహుకుం' చేయించటమే వీరి లక్ష్యం.

జర్మన్లు ఆర్యులు. ప్రపంచంలో ఆర్యులు ఉత్తములు. ఇతర జాతులవారంతా క్షుద్రులు. ముఖ్యంగా 'జ్యూ'లు. ఈ యూదులను నిర్మూలిస్తేగాని జర్మనులకు శాంతి భద్రతలు లేవు. ప్రేమతో కంటె ద్వేషంతో ప్రజలందర్ని ఏకం చెయ్యొచ్చు. యూదులపై ద్వేషంతో జర్మనులందర్ని ఏకం చేసి, తన దారుణ, అమానుష సిద్ధాంతాల స్థాపనకు పూనుకోవచ్చు. ఇదీ హిట్లరిజం.

కొద్ది గొప్ప తేడాతో ఇటలీ ధోరణి ఇదే. ఇటువంటి సిద్ధాంతం ఇదివరలో ఏ రాజకీయ నాయకుడూ అవలంబించలేదు. జాతే (మతంతో ప్రసక్తిలేదు) ధిపత్యానికి ఆధారమని; తమ జాతే ఉత్తమమని; కాబట్టి మానవసమాజంపై అధికారం తామే చెలాయించాలని సిద్ధాంతం చేసే ఈ నాజీజం, ఫాసిజం... వీటికి సమానమైనదేనా కమ్యూనిజం?

కమ్యూనిజంకూడా ఒక సిద్ధాంతమే. దానికి జాతి, మతాలతో సంబంధం లేదు. రష్యాలో అనేక జాతులవారున్నారు. యూదులున్నారు. జాతిభేదంవల్ల ఏ వ్యక్తికీ అపకారం లేదు. తమదే ఉత్తమజాతి అనే సిద్ధాంతం ఎప్పుడూ బోల్షివిక్కులు చెయ్యలేదు. అలాంటి అహంకార సిద్ధాంతానికి కమ్యూనిజం పూర్తిగా వ్యతిరేకం. మరొక్కటి కమ్యూనిజానికి నేత, జ్యూ. ఏవిధమైన, జాతి, మత, సాంఘిక, ఆర్థిక, స్త్రీ పురుష అసమానత్వాలకు కమ్యూనిజం చోటివ్వదు. కమ్యూనిజం ఈ వ్యత్యాసాలను నిర్మూలించి, సర్వ సమానత్వం స్థాపిస్తుంది.

అంటే, పరదేశ ఆక్రమణ, పరప్రజ పీడన కమ్యూనిజానికి లక్ష్యాలుకావు. ఏదో ఒక్క దేశంలోనే కాదు. ప్రపంచ మెల్లెడలాకూడా మానవకోటిని కుంగదీసే అన్యాయాలను తొలగిస్తుంది.

ప్రపంచంలో అన్ని దేశాలూ ఒక దానితో ఒకటి సమానం. ప్రజలందరూ ఒకటే.

నాజీజం ఇందుకు విరోధి.

ఈ మూడు సిద్ధాంతాల్లో స్త్రీ కెట్టి స్థాన ముంది?

భర్తను సుఖపెట్టటం; ఆరోగ్యవంతులైన బిడ్డలని కనటం....పతివ్రత్యం....మాతృత్వం... ఇవే స్త్రీకి లక్ష్యం. 'రాజకీయాల్లో స్త్రీకి చోటులేదు' అన్నాడు ముసోలినీ, అదే ధోరణి హిట్లరది. తర్వాత పరిస్థితుల ప్రాబల్యంవల్ల పరిశ్రమల్లో, యుద్ధంలో కూడా జర్మను స్త్రీలు పాల్గొనవలసివచ్చింది. కాని సిద్ధాంతరీత్యా, స్త్రీ ఇలువాటి రాకూడదు. స్త్రీలు రాజకీయాల్లో పాల్గొనటమంటే ఆ విషయం ముసోలినీకి హాస్యాస్పదం.

కాని కమ్యూనిజం ఇందుకు పూర్తిగా వ్యతిరేకం. స్త్రీకి పురుషునితోపాటు సమానత్వాన్ని స్వాతంత్ర్యాన్ని స్థాపించింది, సాంఘికంగానే కాక, ఆర్థికంగా కూడా. స్త్రీని పూర్వయుగాల్లో మాదిరిగా నాజీజం, ఫాసిజం అణచిపెట్టితే కమ్యూనిజం స్త్రీని చిరకాల కారాగృహం నుంచి విడుదల చేసింది. ఇక్కడ ఇంకో విషయంకూడా చెప్పవచ్చును. 'ప్రజాస్వామిక రాజ్యాల్లో (అంటే సరిగా చెప్పాలంటే, బూర్జువాడిక్టేటరుషిప్ రాజ్యాల్లో) వ్యభిచారం హెచ్చు. కాని రష్యాలో పోనుపోను క్షీణిస్తోంది.

సాంఘిక, ఆర్థిక స్వాతంత్ర్యం స్త్రీకి లభిస్తే ఇక ప్రళయమే నని వాపోయేవారు, ఈ సంగతి గుర్తించుకోవాలి.

ఈమూడు సిద్ధాంతాలకు ఇంకో ముఖ్య వ్యత్యాసం ఉంది.

నాజీజం, ఫాసిజంకు డిక్టేటరు షిప్పే లక్ష్యం. జర్మను, ఇటలీ దేశస్థులకు ప్రభుత్వం ఆరాధ్య దైవం. కాని రష్యనుకు కాదు.

కమ్యూనిజానికి డిక్టేటరు షిప్పు లక్ష్యంకాదు. ఒక సాధనం మాత్రమే. లక్ష్యం ఏమిటి మరి? ప్రభుత్వ అధికారం ఏమాత్రం లేని సంపూర్ణ, స్వతంత్ర ప్రజాస్వామిక వ్యవస్థ. అప్పుడు కారయుతమైన నాయకత్వం ఉండదు. నియంతృత్వం ఉండదు. ఆ వ్యవస్థను, అట్టి సంపూర్ణ స్వతంత్ర ప్రజాస్వామ్యాన్ని స్థాపించటానికి డిక్టేటరుషిప్ తాత్కాలికంగా తప్పని సరైన సాధనం. నాజీజం, ఫాసిజం ఇందుకు వ్యతిరేకం. ప్రజాస్వామ్యానికవి అజన్మశత్రువులు.

గతసంవత్సరాలలో సోవియటు డిక్టేటరుషిప్ బిగువు కొంచెం కొంచెం సడలుతూ, క్రమేపీ రాజ్యాంగంలో ప్రజాప్రమేయం అభివృద్ధి చెందుతోంది. జర్మని, ఇటలీల్లో ఇది కన్పించదు.

తర్వాత నాజిజం, ఫాసిజమ్ యుద్ధంప్రధానమైన కార్యక్రమం. పరహింసలోగాని మనుష్యుని ఔన్నత్యం వికసించదని ఆ సిద్ధాంతాల భాష్యం యుద్ధం అవసరమేకాక, కోరవలసింది. ఇందుకు కమ్యూనిజం వ్యతిరేకం. యుద్ధాలు లేని శాంతి సమాజాన్ని స్థాపిస్తుంది. యుద్ధాన్ని కోరదు. పూజించదు.

కాబట్టి ఏ విధంగా చూసినా నాజిజం, ఫాసిజంలకు కమ్యూనిజానికి సిద్ధాంతాల్లో గాని, లక్ష్యాల్లో గాని ఐక్యత లేదు.

రెండవ సంగ్రామంలోగాని ఈ విషయం కన్సర్వేటివ్ రాజకీయులకు బోధపడలేదు. 1919-39 మధ్య రష్యామీద చేసిన దుష్ప్రచారం, యుద్ధంలో రష్యాతో చేసిన నేస్తం ఈ దృష్టి దోషాన్ని రుజువు చేసినయ్.

---